---

తెలవారితే కనురెప్పల తొలి వేకువ నువ్వే నా గుప్పెడు గుండెల్లో చిరు చప్పుడు నువ్వే

పొలమారితే నీ మనసుకి అది నా పొరపాటే నీ పేరే పలకడమే పెదవుల కలవాటే

వెన్నెల ఉంటుందే నీ పక్కన చోటే వేకువుల చూస్తుందే నువ్వు నడిచిన బాటే

ప్రాణాలే తీస్తుందే నీ ఊహల తోటే నా మనసే నీధ్యాన్య వినదే నా మాటే

పల్లవి: ఎవరే ఎవరే ప్రేమను మాయంది ఎవరే ఈ హాయికి హృదయము చాలంది

ఎవరే నిన్నీ నా వైపు నడిపే

నా ఊహల మధురోహల హరివిల్లు నింపే తీయ తీయని నిమిషాలే నీలోన ఒంపే

నా ఒంటరి కాలాన్నే నీతోన చెరిపే

ఆ దైవమే నాకు చెప్పింది ఎపుడో నీ చిన్ని చిరునవ్వే విలువైన వరమంటూ

నా ప్రాణమే నీకు చెపుతుంది ఇపుడు నువ్ లేక నేను లేనని

గది లాంటి మదిలో నాది లాంటి నిన్నే దాచేయాలనుకుంటే అది నా అత్యాసే

అడుగంత దూరం నువ్వు దూరమైన నా ఊపిరి చిరునామా తెలిపేదెవరే ||పల్లవి||

వెన్నెల ఉంటుందే నీ పక్కన చోటే వేకువుల చూస్తుందే నువ్వు నడిచిన బాటే

ప్రాణాలే తీస్తుందే నీ ఊహల తోటే నా మనసే నీధ్యాన్య వినదే నా మాటే ||పల్లవి||

www.telugulyrics.org